# ఒక్కక్షణం ఆలోచించండి

- అవగాహనతోనే మహమ్మారికి దూరం
- ప్రాణాలు హరిస్తున్న చీకటి సరదాలు
- ఆత్మహత్యలు కాదు... అవగాహనే ముఖ్యం
- డిసెంబర్ 1 (నేడు) ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

5




తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

సోమవారం, డిసెంబర్ 01, 2025 | సంపుటి-1 సంచిక-348 పేజీలు-13

The Largest Readers Local Digital Daily




# అభ్యర్థుల నారాజ్!

## ఎవరైతే ఏంటి.. గెలిచి రండి

- ఎవరికీ సపోర్టు చేయలేక చేతులెత్తేస్తున్న ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు
- వాళ్ళ కోసం కష్టపడాలి.. మాకోసం మొహం చాటేస్తారా ?
- ఉమ్మడి జిల్లాలో ఎవరికి వారుగా నామినేషన్లు వేస్తున్న వైనం
- అన్ని పార్టీలకు తలనొప్పిగా రెబల్స్ నామినేషన్లు
- ఒప్పించలేక తలలు పట్టుకుంటున్న మండల స్థాయి నేతలు
- అయోమయంలో అభ్యర్థులు, దిగువ శ్రేణి కార్యకర్తలు

గ్రామ పంచాయితీ ఎన్నికల పోరులో పోటీ చేస్తున్న, చేయాలనుకుంటున్న అభ్యర్థులంతా నారాజ్ గా ఉన్నారు.ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చినప్పుడు కుటుంబాలను వదిలి కష్ట పడితే పంచాయతీ ఎన్నికల్లో మాత్రం ఉమ్మడి జిల్లా లోని ఎమ్మెల్యే లు, ఎంపి లు, నియోజకవర్గ ఇంచార్జీ లు, పార్టీ జిల్లా అధ్యక్షులు స్పష్టమైన భరోసా కల్పించలేక పోతున్నారని అన్ని పార్టీల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నామమాత్రంగా సమావేశాలు నిర్వహించి గ్రామాల్లోని మాట్లాడుకోండి అంటూ ఉచిత సలహాలు ఇవ్వడం పట్ల తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. ఎవరైతే ఏంటి.. గెలిచి రండీ అంటూ చేతులెత్తేస్తున్నారు.

- మెదక్ ప్రతినిధి, (సిరిన్యూస్)

4



3

## బీఆర్ఎస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేయండి

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి

# బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల కోసం ఉద్యమిస్తాం!



కాంగ్రెస్ ను ఓడిస్తేనే రెండు పంటలకు రైతుబంధు

- కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతుబంధు ఇచ్చాం
- సోయా, మొక్కజొన్న రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదు
- ఓట్ల కోసమే చీరల పంపిణీ
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాలకు సంబంధించి తాము చేపట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులను పనులు చేపట్టకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతుందన్నారు. నారాయణఖేడ్ వెళ్తే రెండు లారీల సోయాబిన్ కొంటే అందులో **60** క్వింటాళ్లను వాపస్ పంపించారన్నారు. నారాయణఖేడ్లో అయినా రాష్ట్రంలో అయినా మక్కలు, సోయాబిన్ పంట కొని నెల రోజులు అయిపోయిందని, మక్క, సోయాబిన్ కు ఇప్పటిదాకా ప్రభుత్వం ఒక్క రూపాయి విడుదల చేయలేదన్నారు. పంట కొనుగోలు చేసిన **48** గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రాజెక్టులను శంకుస్థాపన చేపట్టి పనులను ప్రారంభించిన ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

నారాయణఖేడ్(సంగారెడ్డి), (సిరిన్యూస్)

2



# బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల కోసం ఉద్యమిస్తాం!



## కాంగ్రెస్ ను ఓడిస్తేనే రెండు పంటలకు రైతుబంధు

- కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతుబంధు ఇచ్చాం
- సోయా, మొక్కజొన్న రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదు
- ఓట్ల కోసమే చీరల పంపిణీ
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**నారాయణఖేడ్(సంగారెడ్డి), నవంబర్ 30(సిరి న్యూస్)** నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాలకు సంబంధించి తాము చేపట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులను పనులు చేపట్టకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ లో పర్యటించిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతుందన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం వెళ్తే రెండు లారీల సోయాబిన్ కొంటే అందులో 60 క్వింటాళ్లను వాపస్ పంపించారన్నారు. నారాయణఖేడ్లో అయినా రాష్ట్రంలో అయినా మక్కలు, సోయాబిన్ పంట కొని నెల రోజులు అయిపోయిందని, మక్క, సోయాబిన్ కు ఇప్పటిదాకా ప్రభుత్వం ఒక్క రూపాయి విడుదల చేయలేదన్నారు. పంట కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని విమర్శించారు. నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి తమ హయాంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. నారాయణఖేడ్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా సంబంధిత ప్రాజెక్టులను శంకుస్థాపన చేపట్టి పనులను ప్రారంభించిన ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు.





రైతులకు సంబంధించి యాసంగి బోనస్ డబ్బులు 1150 కోట్లు విడుదల చేయలేదని ఆరోపించారు. రైతులకు రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు.

### గ్రెస్‌ను ఓడిస్తేనే రెండు పంటలకు రైతుబంధు...

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడిస్తేనే రెండు పంటలకు రైతుబంధు వస్తుందని, కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఏడాదికి మూడుసార్లు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చి సంవత్సరానికి ఒకసారి సైతం సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను నిర్వీర్యం చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. తమ ప్రభుత్వం గతంలో పండుగలకు చీరలను పంపిణీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కోసం చీరలను పంపిణీ చేస్తుందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం భూపాల్ రెడ్డి. మొహీద్ ఖాన్, రాష్ట్ర



గిడ్డంగుల మాజీ చైర్మన్ బిక్షపతి, రవీందర్ నాయక్, నజీబ్, పరమేశ్వర్, నగేష్ సెట్, ర్యకాల గోపాల్, మల్లొండ, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు.

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. పెద్దశంకరంపేట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అలుగుల సత్యనారాయణతో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని నరసింహ చారి, ఉపసర్పంచ్ ఉప్పులూరి దశరథ్, గొట్టిముక్కల మాజీ సర్పంచ్ ఉష సూర్య ప్రకాష్, మాదిగ దండోరా అధ్యక్షులు సంగమేశ్వర్, సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచలేని కాంగ్రెస్ ప్రభుత్వం
- ఆరు గ్యారెంటీల పథకాలను గంగలో కలిపిన కాంగ్రెస్
- సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి
- మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు



**పెద్ద శంకరంపేట్: నవంబర్ 30 (సిరి న్యూస్) :** అబద్ధపు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.. ఆదివారం సాయంత్రం పెద్ద శంకరంపేటలో మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. మాజీ ఉపసర్పంచ్ దశరథ్.. గొట్టిముక్కుల గ్రామం మాజీ సర్పంచ్ ఉదయశ్రీ సూర్యప్రకాష్.. గంగారం.. మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి పెద్ద శంకరంపేట నుండి దాదాపు 300 మంది కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధపు మాయమాటలు చెప్పి ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆర్ గ్యారంటీలను అమలు చేస్తామని గొప్పలు చెప్పి హామీల నెరవేర్చలేదని పేర్కొన్నారు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని విమర్శించారు.. రైతులను మహిళలను యువతను అన్ని వర్గాల వారిని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని పేర్కొన్నారు.. మహిళలకు మహాలక్ష్మి పేరుతో 2500 రూపాయలు ఇస్తామని...రాజీవ్ యువ వికాసం పేరుతో యువతకు అభివృద్ధి ఫలాలు అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందన్నారు.. గత కెసిఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మహిళలకు యువకులకు అన్ని వర్గాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాయమాటలు చెబుతూ కాలం వెళ్ళదీస్తుందని వివరించారు.. రైతులకు యాసంగి బోనస్ ఇవ్వలేదని. రైతు బంధు కూడా వేయలేదని.. రైతులందరికీ రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు అందించడం లేదని ఈ విధంగా రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని వివరించారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో అన్ని గ్రామాలలో వి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఓటు అనే వజ్రాయుధంతో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. జంగం రేణుక. ఆవుసుల భవాని.. జంగం రాఘవులు..మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సుభాష్. సురేష్ గౌడ్ వెంకటరెడ్డి.. అడివయ్య.. కోణం అంజయ్య..సూర్య ప్రకాష్ గంగారం..ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..







## బీఆర్ఎస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేయండి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి



**శివంపేట్ నవంబర్ 30 ( సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆదేశను సారము శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ మండలంలోని వివిధ గ్రామాల బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఐక్యమత్యంతో ఉండి అధిక స్థానాలు గెలవాలని, అన్నారు మాజీ సీఎం కేసీఆర్ ఆయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి గద్దెనికి ప్రజలను రైతులను మహిళలను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ ,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా సంఘాల ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్ట్ ఫిట్నెస్ జిమ్ ను ప్రారంభించిన మాజీ మంత్రి

**అమీన్ పూర్, నవంబర్ 30, (సిరిన్యూస్) :** ఆమీన్ పూర్ మున్సిపాలిటీ రాఘవేంద్ర కాలనీలో నూతనంగ ఏర్పాటుచేసిన కల్ట్ ఫిట్ నెస్ జిమ్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కోత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ-ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పటాన్‌చేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నూతన తరానికి ఆరోగ్యమే మహాభాగ్యం అనే భావనతో, యువత ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ ఆధునిక జిమ్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పటాన్‌చేరు పరిధిలో ఈ విధమైన హెల్త్ & ఫిట్‌నెస్ సదుపాయాలు పెరిగితే, యువత శారీరకంగా, మానసికంగా మరింత దృఢంగా ఎదుగుతారని నాయకులు అభిప్రాయపడ్డారు. స్థానిక యువత ఫిట్‌నెస్‌పై ఆసక్తి పెంచుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఆరోగ్యకారక వసతుల పెంపు కోసం తాము ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య భద్రత, క్రీడల ప్రోత్సాహం తమ ప్రాధాన్యతలలో ఒకటని చెప్పారు. కార్యక్రమంలో ఎక్స్ మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, జిమ్ నిర్వాహకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# అభ్యర్థుల నారాజ్!

## ఎవరైతే ఏంటి.. గెలిచి రండి



గ్రామ పంచాయితీ ఎన్నికల పోరులో పోటీ చేస్తున్న, చేయాలనుకుంటున్న అభ్యర్థులంతా నారాజ్ గా ఉన్నారు.ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చినప్పుడు కుటుంబాలను వదిలి కష్ట పడితే పంచాయతీ ఎన్నికల్లో మాత్రం ఉమ్మడి జిల్లా లోని ఎమ్మెల్యే లు, ఎంపి లు, నియోజకవర్గ ఇంచార్జీ లు, పార్టీ జిల్లా అధ్యక్షులు స్పష్టమైన భరోసా కల్పించలేక పోతున్నారని అన్ని పార్టీల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నామ మాత్రంగా సమావేశాలు నిర్వహించి గ్రామాల్లోని మాట్లాడుకోండి అంటూ ఉచిత సలహాలు ఇవ్వడం పట్ల తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. ఎవరైతే ఏంటి.. గెలిచి రండీ అంటూ చేతులెత్తేస్తున్నారు.

- ఎవరికీ సపోర్టు చేయలేక చేతులెత్తేస్తున్న ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు
- వాళ్ళ కోసం కష్టపడాలి.. మాకోసం మొహం చాటేస్తారా ?
- ఉమ్మడి జిల్లాలో ఎవరికి వారుగా నామినేషన్లు వేస్తున్న వైనం
- అన్ని పార్టీలకు తలనొప్పిగా రెబల్స్ నామినేషన్లు
- ఒప్పించలేక తలలు పట్టుకుంటున్న మండల స్థాయి నేతలు
- అయోమయంలో అభ్యర్థులు, దిగువ శ్రేణి కార్యకర్తలు



**మెదక్ ప్రతినిధి, నవంబర్ 30(సిరిన్యూస్)** ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇప్పటికే నామినేషన్ల పర్వం మొదలైంది.మూడు దశల్లో ఎన్నికలు జరుపుతున్న ఎన్నికల కమిషన్ ఇప్పటికే మొదటి దఫా నామినేషన్ల ప్రక్రియ ముగిసి రెండో దఫా ను ప్రారంభించింది. కానీ ఇప్పటికి అన్ని పార్టీల్లో అభ్యర్థులు ఫైనల్ కాకపోవడం, ఎక్కువ సంఖ్య లో నామినేషన్లు వేయడం అన్ని పార్టీలను కలవరపెడుతోంది.ఎవరితో మేమెందుకు బద్నాం కావాలి అనుకోని ఎమ్మెల్యే లు, నియోజకవర్గ ఇంచార్జీ లు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు చేతులు దులుపుకొని మండల స్థాయి నేతలకు తలనొప్పులు తెచ్చిపెట్టారు. సర్పంచ్ గా, వార్డు సభ్యులు గా పోటీ చేస్తున్న నేతలు పెద్దల తీరుపై తీవ్రంగా తప్పుబడుతున్నారు. అభ్యర్థులను ఒప్పించి, పోటీ ఎక్కువగా ఉంటే మరో ఎన్నికల్లోనో లేదా నామినేటెడ్ పోస్టుల్లోనో భర్తీ చేస్తామని భరోసా ఇవ్వలేక పోతున్నారు. రూ లక్షలు ఖర్చు చేసి ఎన్నికల్లో నిల్చుంచే సొంత పార్టీ లోనే వ్యతిరేకత ఎక్కువగా కనిపించే పరిస్థితులు ఉమ్మడి మెదక్ జిల్లాలో అధికంగా కనిపిస్తున్నాయి. దీనిని అరికట్టెందుకు ప్రధాన పార్టీల పెద్దలు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల అభ్యర్థులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

### వాళ్ళ కోసం కష్టపడాలి.. కానీ వారు బద్నానం కావొద్దు..

అసెంబ్లీ, పార్లమెంట్ , ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చినప్పుడు ఆయా పార్టీల తరుపన పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం కష్టపడాలి. కుటుంబాలను, సంసారాలను వదులుకొని సొంత డబ్బులు ఖర్చు చేసుకుంటూ అనుచరులకు ఖర్చు పెడుతూ తిరగాలి. మా అభ్యర్థిని గెలిపించండి అంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలి. అవసరమైతే మందు, విందు లు ఏర్పాటు చేసి గెలిపించుకోవాలి. తీరా సర్పంచ్ ఎన్నికలు వచ్చాక మేము పోటీచేస్తున్నాం. మాకు మా గ్రామంలో మంచి పేరుంది. తప్పకుండా గెలిచి వస్తామంటే మీ మండల స్థాయి లీడర్ల వద్ద, లేదా గ్రామ స్థాయి లీడర్ల వద్ద తేల్చుకోండి అంటూ ముఖం పైనే చెప్పేయడం పట్ల పంచాయితీ ఎన్నికల్లో బరిలో నిలుస్తున్న అభ్యర్థులు ఎమ్మెల్యే లు, ఎంపి లు, జిల్లా పార్టీల అధ్యక్షుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.వాళ్ళు పదవుల్లో ఉండాలి. లేదా వాళ్ళ కుటుంబ సభ్యులు పదవుల్లో ఉండాలి కానీ మేము ఉండకూడదన్న రీతిలో వారి వ్యవహార శైలి ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అన్ని పార్టీలను కలవర పెడుతున్న నామినేషన్లు...

ఉమ్మడి జిల్లాలో వేసిన, వేస్తున్న అభ్యర్థుల నామినేషన్ లను అన్ని పార్టీ లను కలవర పెడుతున్నాయి. ప్రదానంగా అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో తీవ్రంగా ఉంది.ఒక్కో గ్రామంలో, వార్డుల్లో పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు అవుతున్నాయి. ఈ నామినేషన్ లు మండల స్థాయి నేతలకు తలనొప్పిగా మారుతోంది. గ్రామాల్లో వాళ్లే బద్నాం కావాల్సి వస్తోందని మండల స్థాయి లీడర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారుతోందని వారు అంటున్నారు. రెబల్స్ బేడధతో తామే రాజకీయాల నుంచి తప్పుకుంటామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అయోమయంలో కార్యకర్తలు.. దిగువ శ్రేణి నేతలు

పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో అధిక సంఖ్య లో నామినేషన్లు వేస్తుండటంతో ఎవరి వైపు ఉండాలో తెలియక అన్ని పార్టీల్లో దిగువ శ్రేణి నేతలు, కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. పంచాయితీ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికి అభ్యర్థుల సాదాకబాధాకాలు పట్టించుకోకపోవడం పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఎమ్మెల్యే లు, నియోజకవర్గం ఇంచార్జీ లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ లు జోక్యం చేసుకొని రెబల్స్ బెడద తలెత్తకుండా చూడాలని అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారు.

# ఒక్కక్షణం ఆలోచించండి

- అవగాహనతోనే మహమ్మారికి దూరం
- ప్రాణాలు హరిస్తున్న చీకటి సరదాలు
- ఆత్మహత్యలు కాదు... అవగాహనే ముఖ్యం
- డిసెంబర్ 1 (నేడు) ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



**సిరి న్యూస్ గుమ్మడిదల) :** హెచ్ఐవి ఈ మాట వినగానే సగటు మనిషి గుండె గుబెల్ మంటుంది. తెలిసి తెలియక సరదా కోసం చేసిన తప్పులకు జీవితాంతం కుమిలిపోయేలా చేసే మాయదారి రోగం హెచ్ఐవి. ఒకే ఒక్క చీకటి తప్ప బంగారు భవితను చీకటిమయం చేస్తుంది. అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబంధాలు అపరిశుభ్రత సూది పోట్ల నుండి నూరేండ్ల జీవితాన్ని బలి తీసుకుంటున్నారు. అన్యం పుణ్యం ఎరుగని బిడ్డలకు అమ్మానాన్నలను ఎదిగిన బిడ్డ ముదిమి వయసులో ఆసరాగా ఉండాలని భావించిన తల్లిదండ్రులకు ఆ బిడ్డను దూరం చేసే మందులేని వ్యాధి ఈ ఎయిడ్స్. చాలా మంది వ్యాధి సోకిన సంగతి ఎవరికీ చెప్పలేక వ్యాధి ఉందని తెలిస్తే ఏమనుకుంటారోనని చికిత్సకు ఎక్కడికి వెళ్లాలో తెలియక వారిలో వారే మదన పడుతుంటారు. ఆఖరికి ఆత్మహత్యలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. ఇలాంటి వ్యాధిగ్రస్తులను ఆదరించి వ్యాధిపై అవగాహన కల్పించి వారికి మనోధైర్యం కల్పించే దిశగా ప్రభుత్వాలు నేడు కృషి చేస్తున్నాయి. డిసెంబర్ 1 (సోమవారం) ప్రపంచ ఎయిడ్స్ దినం. హెచ్ఐవి అంటే ఏమిటి వ్యాధి ఎలా వ్యాపిస్తుంది అది ఎలా తెలుసుగా మారుతుంది వ్యాపించకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం

### వ్యాధి ఎలా వ్యాపిస్తుంది

- హెచ్ఐవి సోకిన వ్యక్తితో లైంగిక సంబంధం కొనసాగించడం
- వ్యాధి ఉన్న వ్యక్తి రక్తం మరొకరికి ఎక్కిస్తే
- హెచ్ఐవి సోకిన తల్లి నుంచి ఆమెకు పుట్టబోయే బిడ్డకు వ్యాప్తి సంక్రమిస్తుంది
- రోగికి ఉపయోగించిన సూదులను వేరే వారికి ఉపయోగిస్తే ఈ వ్యాధి సోకుతుంది.

### ఇలా వ్యాపించదు

- హెచ్ఐవి సోకిన వ్యక్తితో కలిసి జీవించడం వారిని ముట్టుకోవడం
- కరచలనం చేయడం... కలిసి భోజనం చేయడం
- అతనికి కొట్టిన దోమ తిరిగి ఇతరులకు కుట్టడం వలన కూడా హెచ్ఐవి సోకదు.
- హెచ్ఐవి సోకిన వ్యక్తి వాడిన మరుగుదొడ్లు, స్నానాలు గదులను వాడడం వల్ల హెచ్ఐవి వ్యాధి సోకదు.
- హెచ్ఐవి ఉన్నవారితో కలిసి పనిచేయడం వల్ల వ్యాపించదు
- రోగి బట్టలు ధరించడం వల్ల ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందదు

### ఎయిడ్స్ ను తరిమికొడదాం నివారణ ఒక్కటే మార్గం

డిసెంబర్ ఒకటో న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి నివారణ ఒకటే మార్గం ఈ ప్రాణాంతకరమైన వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరిని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# నిండా ముంచిన రెయిన్బో రియల్ సంస్థ

- హెచ్ఎండీఏ వెంచర్ కానీ ప్రభుత్వ స్థలంలో 42 విల్లాలు
- పది ఏళ్ల తర్వాత వెలుగులోకి వచ్చిన భారీ మోసం
- లక్షల ఇఎంఐలు కడుతూన్న తమకు చావే శరణ్యమని లబోదిబోమంటున్న బాధితులు

<









**అమీన్ పూర్ నవంబర్ 29 (సిరిన్యూస్) :**అమీన్ పూర్ మున్సిపల్ పరిధి కిష్టారెడ్డిపేట గ్రామంలోని రెయిన్బో విడోస్ కాలనీలో భారీ మోసం బట్టబయలైంది, హెచ్ఎండిఏ వెంచర్ అని అనుమతి పత్రాలు అన్ని ఉన్నాయి కదా అని చూసి కోట్లు పెట్టి ఇల్లు కొనుక్కుంటే తీరా ఆ ఇల్లు ప్రభుత్వ స్థలంలో నిర్మించి తమకు అంట కట్టారని విల్లా యజమానులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, వారు జీవితకాలం పొదుపు చేసి నెలనెలా లక్షల ఇఎంఐలు చెల్లిస్తూ విల్లా కొనుగోలు చేసినప్పటికీ నిర్మాణదారులు వెంకట నరసింహ, ప్రస్తుత కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు వారి సమీప బంధువు ఇంటూరి ప్రసాద్ కలిసి మమ్మల్ని నిండా ముంచారని మీడియా ముఖంగా కన్నీరుమున్నీరు అవుతున్న విల్లా యజమానులు. 2018వ సంవత్సరం కిష్టారెడ్డిపేట గ్రామంలో సుమారు 27 ఎకరాల విస్తీర్ణంలో హెచ్ఎండిఏ అనుమతులతో 461 విల్లాలను నిర్మించి విక్రయించారు, హెచ్ఎండిఏ వెంచర్ అంటేనే అన్ని పత్రాలు సరైన విధంగా ఉంటేనే అనుమతులు వస్తాయి కదా అని నమ్మకంతో ఈ కాలనీలో విల్లాలను కొనుగోలు చేశారు, వెంచర్ మధ్యలో కాలనీ వసతుల నిమిత్తం కొత్త స్థలాన్ని ఖాళీగా ఉంచారు, కొన్ని రోజుల క్రితం అట్టి స్థలం మేము కొనుగోలు చేశామని కొందరు రియల్ వ్యాపారాలు వచ్చి నిర్మాణ పనులు చేపడుతూ ఉంటే కాలనీవాసులు అడ్డుకొని ప్రభుత్వ అధికారులకు, కాలనీ నిర్మాణదారులకు ఫిర్యాదు చేశారు, నిర్మాణదారులు అట్టి 27 ఎకరాల స్థలాన్ని పూర్తిగా సర్వే చేయిస్తే, అట్టి కాలనీలో కొంత ప్రభుత్వ స్థలం ఉందని, ప్రభుత్వ సర్వే నంబర్లు ఆగు 198లో 11 విల్లాలు, 199లో 5 విల్లాలు, 204లో 8 విల్లాలు, 208లో 9విల్లాలు, 210లో 12 విల్లాలు మొత్తం 42 విల్లాలు ప్రభుత్వ స్థలంలో నిర్మించి అమ్మకం జరిపారని తేల్చారు. ఇదే విషయమై విల్లా యజమానులు కాలనీ నిర్మాణదారులగు వెంకట నరసింహ, ప్రస్తుత కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు ఇంటూరు ప్రసాద్ సంప్రదించగా ఇంటి యజమానులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కావద్దని నిజంగా మీ విల్లాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే కనుక అట్టి స్థలాలకు బదులుగా వేరే ఒక స్థలంలో అన్ని వసతులతో ఇంటి నిర్మాణం చేసి ఇస్తామని 20 రోజులు తమకు సమయం కావాలని ఒప్పంద పత్రం రాసుకున్నారు, 20 రోజులు గడిచాక కూడా అట్టి నిర్మాణదారులు స్పందన లేకపోవడంతో తీవ్ర ఆవేదనతో రోడ్డెక్కిన విల్లా యజమానులు. పది సంవత్సరాల క్రితం హెచ్ఎండిఏ అనుమతులతో ఇంత పెద్ద నిర్మాణ సంస్థ లేఅవుట్ మధ్యలో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతూ ఉంటే భూమి అనుమతులు ఇచ్చిన రెవెన్యూ శాఖ, ఇంటి నెంబర్లు ఇచ్చిన పంచాయతీరాజ్ శాఖ, సంబంధిత ఇరిగేషన్ శాఖ విద్యుత్ శాఖ అధికారులు ఏమి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇప్పుడు మేము ఎక్కడికి వెళ్లాలి కోట్లు పెట్టుబడి పెట్టి లోన్లు తీసుకుని కొనుగోలు చేసిన ఇల్లు అక్రమంగా ప్రభుత్వ స్థలంలో ఉన్నట్లు వెలుగులోకి రావడంతో విల్లా యజమానులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. ఎంఓయు ఒప్పంద పత్రం ప్రకారం బిల్డర్లు వెంకట నరసింహ, కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి ప్రసాద్ ప్రభుత్వ స్థలంలో ఉన్న విల్లాలకు బదులు మరొక ప్రైవేటు స్థలంలో ఇంటి నిర్మాణం చేసి తమకు అప్పగించాలని, ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో రెయిన్బో డెవలపర్స్ కార్యాలయం ముందు హెచ్ఎండిఏ కార్యాలయం ముందు ఆత్మహత్యలకైనా సిద్ధమని విల్లా యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు.



# ప్రశాంతంగా రెండో విడత నామినేషన్లు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మనోహరాబాద్, నవంబర్ 30. సిరి న్యూస్) :** ప్రశాంత వాతావరణంలో రెండో విడత నామినేషన్లు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మనోహరాబాద్ రైతు వేదికలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడత నామినేషన్ సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఈ ప్రక్రియ మెదక్ జిల్లాలోని ఎనిమిది మండలాలలో కొనసాగుతుందన్నారు. మనోహరాబాద్, తూప్రాన్ ,చేగుంట నార్సింగ్, తూప్రాన్ రెవెన్యూ డివిజన్ పరిధిలో కొనసాగుతుందని, అలాగే మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలో మెదక్, రామయంపేట్, శంకరంపేట్, నిజాంపేట్ లలో ఆదివారం నుంచి మొదలై మూడు రోజులపాటు మంగళవారం వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి అని తెలిపారు. పాత ఎకౌంట్లు చెల్లుబాటులో ఉండవని పేర్కొన్నారు సర్పంచ్ ,వార్డు మెంబర్ నామినేషన్ వేసే అభ్యర్థులు ఈ నిబంధనలను తప్పనిసరిగా ఆచరించాలన్నారు. కొత్త బ్యాంక్ అకౌంట్లకు ఓపెనింగ్ చేసే విషయంలో అందరు బ్యాంకు మేనేజర్స్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వివరించారు. రిజర్వేషన్ స్థానాలలో పోటీ చేసే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం, లేదా ఫామ్-03 గెజిటెడ్ ఆఫీసర్స్ డిక్లరేషన్ తప్పనిసరి అన్నారు. ఎన్నికల నిబంధనలను అందరూ తప్పక పాటించాలని. సర్పంచి వార్డ్ మెంబర్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు సలహాలు సూచనలు అందించడానికి హెల్ప్ డెస్కు ఏర్పాటు చేశామని దీన్ని వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి అందరూ పాటించి ఏ విధమైన ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినామని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. నామినేషన్ వేసి అభ్యర్థి వింత కేవలం ఇద్దరూ మాత్రమే నామినేషన్ వద్దకు రావాలి తప్ప ఇతరులను లోనికి అనుమతించకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో ఆంజనేయులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# నామినేషన్లు పక్కాగా నిర్వహిస్తున్నాం





## కలెక్టర్ రాహుల్ రాజ్

### తొలి రోజు సర్పంచ్ కోసం మూడు నామినేషన్లు

నార్సింగి, నవంబర్ 30 (సిరి న్యూస్) :

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని ఆదివారం కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడత నామినేషన్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని, ఈ ప్రక్రియ తూప్రాన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మనోహరాబాద్, తూప్రాన్, చేగుంట, నార్సింగి లో మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మెదక్, రామాయంపేట్, శంకరంపేట్, నిజాంపేట్ మొత్తం ఎనిమిది మండలాలలో కొనసాగుతుంది అన్నారు. ఆదివారం నుంచి మొదలై మూడు రోజులపాటు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు నూతన బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి అని, పాత అకౌంట్లు చెల్లవని పేర్కొన్నారు. సర్పంచ్, వార్డు మెంబర్ నామినేషన్ వేసే అభ్యర్థులు నిబంధనలను తప్పనిసరిగా ఆచరించాలని చెప్పారు. కొత్త బ్యాంక్ అకౌంట్లు తెరిచే విషయంలో అన్ని బ్యాంకుల మేనేజర్ల కు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. రిజర్వడ్ స్థానాలలో పోటీ చేసే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం, లేదా ఫామ్-03 గెజిటెడ్ ఆఫీసర్స్ డిక్లరేషన్ తప్పనిసరి అని, ఎన్నికల నిబంధనలను అందరూ తప్పక పాటించాలని పేర్కొన్నారు. సర్పంచి వార్డ్ మెంబర్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన సలహాలు, సూచనలు అందివ్వడానికి హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎన్నికల నియమావళిని అందరూ పాటించి ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరపడానికి సహరైంచాలని కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీఓ ప్రీతి రెడ్డి, ఎస్ఐ సృజన, ఎంపీఓ సయీద్, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం నామినేషన్ల స్వీకరణ తొలి రోజు మండలం నుంచి సర్పంచ్ కోసం వల్లూరు, శేరిపల్లి, జప్తి శివునూరు నుంచి ఒకోటి మొత్తం మూడు, వార్డు సభ్యుల స్థానాల కోసం మండల వ్యాప్తంగా 12 నామినేషన్లు వచ్చాయని స్థానిక ఎంపీడీఓ ప్రీతి రెడ్డి తెలిపారు.



# మనోహరాబాద్ లో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని నామినేషన్



## డప్పు చప్పులతో భారీగా ర్యాలీ

**మనోహరాబాద్, నవంబర్ 30. సిరి న్యూస్) :** మండల కేంద్రమైన మనోహరాబాద్ లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని పొట్టోల్ల లతా వెంకటేష్ గౌడ్ తమ నామినేషన్ను దాఖలు చేశారు. ఆదివారం తన నివాసం నుండి స్థానిక రైతు వేదిక వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, టపాసులు పేలుస్తూ ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం ఎన్నికల అధికారులకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో గ్రామ ఉపసర్పంచ్ గా, ఆ తర్వాత ఎంపీటీసీగా తనను ప్రజలు గెలిపించాలని కోరారు. ఈసారి కూడా సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇమాంపురం శేఖర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాడు మన్నూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా

# పట్లోళ్ల వీరారెడ్డి నామినేషన్




▪ ప్రజల ఘన సన్మానంతో నామినేషన్ వేసిన వీరారెడ్డి



**అందోల్ నవంబర్ 30 (సిరిన్యూస్) :** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలో రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమైంది. క్లస్టర్ వారీగా విడుదలైన నోటిఫికేషన్, ఓటర్ జాబితా అనంతరం మూడు రోజులపాటు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. అందోల్ మండలంలోని తాడ్మనూర్ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పట్లోళ్ల వీరారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ పోస్టుతో పాటు గ్రామంలోని వార్డు సభ్య స్థానాలకు పోటి చేస్తున్న అభ్యర్థులు కూడా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత పట్లోళ్ల ఆనంద్ రెడ్డి, పట్లోళ్ల గోవర్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మెలిగిర్పేట్ సంగారెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షుడు బోయిని నర్సింలు, మాజీ సర్పంచ్ షేక్ షకీల్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మగొల్ల మొగులయ్య, ఉపాధ్యక్షుడు కంటి కిష్టయ్య, ఆత్మ కమిటీ సభ్యుడు ఎం. సత్యనారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, యువసేన సభ్యులు శివకుమార్, మల్లేశం సహా పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వినతి పత్రాలు కాగితాలకి పరిమితమా




- సంగారెడ్డి ఆర్టీసీ డీఎం సార్
- చలనం లేని స్థానిక నాయకత్వం
- అందోల్ బడ నాయకుల నిర్లక్ష్యమే బస్సులు ఆపకపోవడం
- నీరుడి కిషోర్, రొయ్యల నరేష్, ఆవేదన

**అందోల్ నవంబర్ 30 ( సిరిన్యూస్) :** అందో నియోజకవర్గంలో అందోల్ గ్రామంలో ఆర్టీసీ బస్సు ఆగడం లేదు అని ఆర్టీసీ డిఎంకు వినతి పత్రం ఇచ్చిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించాడు. పేరుకు పెద్ద నియోజకవర్గం అందోల్ కానీ ఒక ఆర్టీసీ బస్సు కూడా అందోల్ బస్టాండ్ దగ్గర ఆపడం లేరు. అంటే ఆందోల్ ఎంతకు వెనుకబడి పోతుందో దీన్ని బట్టి అర్థమవుతుంది. అంటే అందోల్ బడా నాయకుల నిర్లక్ష్యమే అని ఓట్లు అ డ గ డానికి తప్ప అభివృద్ధికి నోచుకోలేదని గ్రామ ప్రజలు అ ంటున్నారు. బస్సు ఆపకపోవడం వల్ల విద్యార్థులు స్కూల్ కు వెళ్ల



డానికి ఆటోలలో వెళుతున్నారు, ఉద్యోగులు, యువకులు పర్మెంటుగా బస్సులు ఆపకపోవడం చేత ఆటోలు, క్యాబులు, మాట్లాడుకొని దూరంగా ప్రయాణిస్తున్నారు. ఎలాగైనా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ ఆర్టీసీ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని అందోల్ గ్రామ యువకులు నీరుడి కిషోర్ , రొయ్యల నరేష్ , వారి ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ వార్తకు స్పందించనిచో గ్రామ యువకులతో భారీ ఎత్తున రోడ్డుపైన రాస్తారోకో చేస్తామని వారు అన్నారు.

## టీపీసీసీ డాక్టర్స్ సెల్ వైస్‌చైర్మన్‌గా డాక్టర్ వీరన్న



**ఆందోల్ నవంబర్ 30 (సిరి న్యూస్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ పీసీసీ) డాక్టర్స్ సెల్, మెడికల్ హెల్త్ విభాగం వైస్‌చైర్మన్‌గా జోగిపేట కు చెందిన డాక్టర్ అద్దంకి వీరన్నను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం.రాజీవ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే అమలులోకి వచ్చే విధంగా ఈ నియామకాన్ని ఆదివారం ప్రకటించారు.పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమించాలని, టీ పీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వాన్ని మరింతగా నిలబెట్టాలని ఈ సందర్భంగా డా. రాజీవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలపర్చడంలో డా. వీరన్న మరింతగా సేవలు అందిస్తారని ఆయన ఆకాంక్షించారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఎన్నికల ఏజెంట్ గా డాక్టర్ వీరన్న పనిచేసారు. అంతే కాకుండా ఇటీవల రాష్ట్ర పీసీసీ వైద్య విభాగం వైస్ చైర్మన్ గా నియమించ డానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ , రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనరసింహా , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ డాక్టర్ సెల్ మెడికల్ హెల్త్ ఛైర్మెన్ డాక్టర్ రాజీవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయిబాన్ పేట బీఆర్ఎస్ సర్పంచ్ నామినేషన్ దాఖలు

- శేరి నాగిరెడ్డి • కారు మీద జోరు, యువత సందడి
- బంపర్ మెజార్టీతో గెలిపించుకుంటాం దిమావ్యక్తం చేసిన గ్రామ యువత



**అందోల్ నవంబర్ 30 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో భాగంగా ఆదివారం నుంచి రెండో విడత ప్రక్రియ ప్రారంభం అయింది. ముందుగానే క్లస్టర్ వారిగా నోటిఫికేషన్ విడుదల చేసిన ఓటర్ జాబితా. అనంతరం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ మొదలైంది. ఈ ప్రక్రియ మూడు రోజులపాటు కొనసాగునుంది. ఆందోల్ మండలం కు సంబంధించి సాయిబాన్ పేట గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా శేరి నాగిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు స్థానాలకు సంబంధించి వార్డ్ బరి లో నిలిచే అభ్యర్థులు సైతం వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. సాయిబాన్ పేట గ్రామంలో బిఆర్ ఎస్ కు పట్టం కడతామని గ్రామ యువకులు ఆందోళన వ్యక్తం చేశారు , కార్యక్రమంలో గ్రామ యువకులు, టిఆర్ఎస్ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**పటాన్ చెరు నవంబర్ 30 (సిరి న్యూస్):** స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్ చెరు లో ఖాళీ అయిన హిస్టరీ సబ్జెక్టు కోసం అతిథి అధ్యాపకులుగా పని చేయుటకు అసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తు లు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరీ శ్రీనివాస్ తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీ, ఎన్ ఈ టీ, ఎస్ ఈ టీ, పీ హెచ్ డి లు చేసిన అర్హులైన వారి నుండి దరఖాస్తులను కోరడమైనదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత దరఖాస్తులు పటాన్ చెరు కళాశాలలో 1 వ తేదీ సోమవారం రోజు సాయంత్రం 5 లోగా ఆఫీసులో సమర్పించ వలసి ఉంటుంది. వారికి 2 వ తేదీ మంగళవారం నాడు తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంగారెడ్డిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన సూచించారు.



# గురువును మించిన దైవం లేదు

- మనోహర్ ను సన్మానించిన నాగరాజు
- హాజరైన ఆత్మీయులు

**కొల్చారం నవంబర్ 30 (సిరి న్యూస్):** విద్యలోనే గురు శిష్యులు కాదు వృత్తిలో సైతం ఉంటారని నిరూపించిన సంఘటన మండల కేంద్రం కొల్చారం లో చోటు చేసుకుంది. మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం పిఎసిఎస్ చైర్మన్ నాగూర్ మనోహర్ ప్రజా ప్రతినిధి అయినప్పటికీ వృత్తి రీత్యా కుక్కర్ వంటలలో నైపుణ్యం కలిగిన యోధుడు ఆయన వద్ద శిష్యరికం పొందిన అదే గ్రామానికి చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుమ్మరి నాగరాజ్ తన తోచిన విధంగా గురువుకు శాలువా తో సన్మానం చేసి శిష్యుడు అనిపించుకున్నాడు. గురువుకి శిష్యుని సన్మానం అంటే శిష్యుడు తన గురువు పట్ల కృతజ్ఞత, గౌరవం తెలిపే ఒక అద్భుతమైన ఆచారం. ఇది శిష్యుడు గురువుకు కృతజ్ఞతలు తెలిపే ఒక సంప్రదాయం,అయితే మండలం లో గత కొన్ని సంవత్సరాలుగా కొల్చారం మండలం వ్యాప్తంగా పేరొందిన వంటల మాస్టర్ నాగూరి మనోహర్ అంటే తెలియని వాళ్ళు లేరు 40 సంవత్సరాలుగా ఏ శుభకార్యమైన వంట మాస్టర్ నాగురి మనోహర్ ఉండాల్సిందే ఇతని వద్ద ఎంతోమంది శిక్షణ పొంది ఇప్పుడు జరుగుతున్న శుభకార్యాలలో వంట మాస్టర్ గా చెలామని అవుతున్నారు.ఇతని శిష్య బృందంలో ప్రత్యేకతను చాటుకున్న మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుమ్మరి నాగరాజు గురువుకి ప్రత్యేక గౌరవాన్ని అందించారు.ఆదివారం కొల్చారం మండల కేంద్రం లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో గురువుని కుమ్మరి నాగరాజు సన్మానించారు. కొల్చారం లోని మిత్రబృందాల సమక్షంలో గురువుకి ప్రత్యేక సన్మానం చేసుకొని తన గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్.రామకృష్ణ గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్,ముత్యం శ్రీను,ఆనంద్ ,నాగేందర్ ,రాజిరెడ్డి,సంజీవ్ రావు, దశరథ, ఉపేందర్ గౌడ్ ,వై. శేఖర్,చింతల యాదగిరి ,పాండ్ర వెంకటేశం, శ్రీనివాస్ ,సుదర్శన్, వనమాల శ్రీధర్, అనిల్ ,సాయికుమార్, యాదగిరి, చింతల యాదగిరి, అశోక్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్,దుర్గ ప్రసాద్ గౌడ్. వడ్డె రాజు ,బండి శీను, కృష్ణ,యాదగిరి,ఆర్కేల నాగరాజు, రెనందర్, ప్రభాకర్, నజీర్, వనమాల అనిల్ కుమార్ శ్రీధర్ యాదగిరి అంజనిపుత్ర ,సత్యనారాయణ, తదితర మిత్రబృందాలు పాల్గొన్నారు.

# మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ పూర్తి

- సర్పంచులకు 23, వార్డ్ మెంబర్లకు 76 మంది నామినేషన్లు

**మనోహరాబాద్, నవంబర్ 30. సిరి న్యూస్):** మండల కేంద్రమైన మనోహరాబాద్ రైతువేదికలో రెండవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల కోసం నామినేషన్ ల ప్రక్రియను అధికారులు ఏర్పాటు చేశారు. మొదటి రోజైన ఆదివారం నాడు ఆయా గ్రామపంచాయతీలకు సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు ఎంపీడీవో రవీందర్ తెలిపారు. మండలంలో 17 గ్రామపంచాయతీలు, 148 వార్డులు ఉన్నాయన్నారు. మొదటి రోజైన ఆదివారం 23 మంది అభ్యర్థులు సర్పంచులుగా, 76 మంది అభ్యర్థులు వార్డు సభ్యులుగా నామినేషన్లు అందజేశారని తెలిపారు. మండలంలోని జీడిపల్లి, కాళ్లకల్, కూచారం, లింగారెడ్డిపేట, పాలాట, పరికి బండ, పోతారం, రామాయపల్లి గ్రామాల నుండి సర్పంచులుగా ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు వేశారు. కోనాయిపల్లి పిటి, మనోహరాబాద్, రంగాయి పల్లి గ్రామాల నుండి ఇద్దరు చొప్పున నామినేషన్ వేశారు. కొండాపూర్ నుండి నలుగురు, ముప్పిరెడ్డిపల్లి నుండి ఐదుగురు సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు వేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**చేగుంట నవంబర్ 30( సిరి న్యూస్) :** చేగుంట మండలంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్ ఆదివారం పరిశీలించారు. చేగుంట మండలంలోని ఆర్ఓ కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిద్ధంగా ఉంచిన నామినేషన్ పత్రాలు, హెల్ప్ డెస్క్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివప్రసాద్, ఎంపీడీఓ చిన్న రెడ్డి,ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి, ఏం పీ వో ప్రశాంత్, రెవన్యూ సిబ్బంది తదితరులు వున్నారు.

# సమిష్టిగా కష్టపడి బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించుకోవాలి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**మనోహరాబాద్, నవంబర్ 30. సిరి న్యూస్) :** నాయకులు, కార్యకర్తలంతా సమిష్టిగా కష్టపడి స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులైన సర్పంచులను, వార్డు మెంబర్లను అధిక సంఖ్యలో గెలుపొందించుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డిలు సూచించారు. ఆదివారం మండలంలోని పరికిబండలో ఆ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ సింగ్ ఠాకూర్ లతోపాటు మరో 50 మంది పార్టీ కార్యకర్తలు, ఆయన అనుచరులు వారిద్దరి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో వారు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రతాప్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ఇంటింటికి, ప్రతి వ్యక్తికి కాంగ్రెస్ బాకీ కార్డును అందజేసి కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విరివిగా ప్రచారం చేయాలని వారు పిలుపునిచ్చారు. మండలంలోని మెజార్టీ గ్రామపంచాయతీలలో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని గులాబీ జెండాను ఎగిరేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇమాంపురం శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ పూల అర్జున్, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రేణు కుమార్, నాయకులు నారాయణ గౌడ్, పంజాల బిక్షపతి ముదిరాజ్ లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్వోసీ చెక్కులు అందజేత



**చిలిపిచెడ్ నవంబర్ 30(సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండలం అజ్జమరి గ్రామానికి చెందిన వడ్ల వజ్రమని గారు గత కొన్ని రోజులుగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి ఆస్పటల్ ఖర్చుల నిమిత్తం గౌరవ కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి, గారు వడ్ల వజ్రమనికి మంజూరైన ₹ 2,50,000 విలువ గల ఎల్ఓసి చెక్కులు ఇవ్వడం జరిగింది. ఈ LOC చెక్కుని అజ్జమరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.

# రెండవ విడత మొదటి రోజు సజావుగా ఎన్నికల నామినేషన్ ప్రక్రియ

- భద్రత చర్యలను పరిశీలించిన తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ వెంకట్ రాజా గౌడ్

**చేగుంట నవంబర్ 30 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రెండవ విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియ చేగుంట మండలం మండలంలో ఆదివారం సజావుగా కొనసాగింది. ముఖ్యంగా ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్లలో సర్పంచ్, వార్డు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించడం జరిగింది. చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్ల చేసారు, అనంతరం భద్రత చర్యల ఏర్పాటును తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, రామయంపేట్ సిఐ వెంకట్ రాజా గౌడ్, పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమం లో ఎస్ఐ 2బిక్య నాయక్,ఏఎస్ ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





తూప్రాన్ మండల పరిధిలోని ఇమాంపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకు భారతి లక్పతి నాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలింగ్ సమయం దగ్గర పడుతున్నందున పోలింగ్ కేంద్రాలకు మార్కింగ్ వెంటనే చేపట్టాలని అన్ని సౌక ర్యాలు కల్పించాలన్నారు అనంతరం తూప్రాన్ లో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.. తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి డి.ఎస్.పి నరేందర్ గౌడ్ తాసిల్దార్లు చంద్రశేఖర్ రెడ్డి ఎంపీడీవో షాలిక ఎస్ఐ శివానందం అధికారులు పాల్గొన్నారు.. **తూప్రాన్ నవంబర్ 30 సిరి న్యూస్) :**

# అభ్యర్థులకు అవగాహన కల్పించే అంశాలు

- పబ్లిక్ మీటింగ్ పెట్టుకోవడానికి అనుమతులు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ నవంబర్ 30 (సిరిన్యూస్) :** వివిధ రాజకీయ పార్టీ ల ప్రతినిధులు అలాగే పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రచారం కోసం పబ్లిక్ మీటింగ్ పెట్టుకోవడానికి,ర్యాలీ లు నిర్వహించడానికి, మైకులు పెట్టుకోవడానికి సంబంధిత మండల తహసీల్దార్ కి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవలిసి ఉంటుంది.. అప్పుడు ఆ తహసీల్దార్ స్థానిక ఎస్ హెచ్ ఓ ద్వారా వారికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ పరిసమాప్తం కావడానికి నిర్ణయించిన సమయానికి ముందు 44 గంటల నుండి బహిరంగ సభలను నిర్వహించటం, ఊరేగింపులు చేయడం నిషిద్ధం అని అన్నారు. అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు అలాగే రోడ్ షో ల వద్ద లౌడ్ స్పీకర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలన్నారు. ఈ నిబంధనను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే పోలీస్ అధికారులు లౌడ్ స్పీకర్ లను జప్తు చేయడానికి అధికారం కలిగి ఉంటారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారానికి వాహనాల వినియోగం సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు గ్రామపంచాయతీ పరిధిలో తమ ప్రచారానికి ఒక వాహనాన్ని ఉపయోగించడానికి అనుమతి ఇస్తారని తెలిపారు. అట్టి అభ్యర్థులు ప్రచారానికి వినియోగించేందుకు ప్రతిపాదించిన వాహనాల వివరాలను సంబంధిత తాసిల్దార్లకు ముందుగా తెలియజేయాల్సి ఉంటుందన్నారు. వార్డు సభ్యుని పదవికి పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం కోసం ఎలాంటి వాహనాన్ని ఉపయోగించకూడదు అని వివరించారు.

**పోలింగ్ రోజున వాహనాల వినియోగం**

పోలింగ్ రోజున గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు ఒక వాహనాన్ని ఉపయోగించేందుకు మాత్రమే అనుమతిస్తారు అని తెలిపారు. పోలింగ్ రోజున ఇతర వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరు అని అన్నారు. వార్డు విస్తీర్ణం చాలా తక్కువ ఉంటుంది కాబట్టి వార్డు మెంబర్ పదవికి పోటీ చేసే అభ్యర్థులకు వాహన అనుమతి ఉండదని చెప్పారు.



**వాహన అనుమతులు**

సంబంధిత తహసిల్దార్లు నిర్ణిత నమూనాలో గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులకు మాత్రమే వాహన పర్మిట్లను జారీ చేస్తారన్నారు. వాహన పర్మిట్ అసలు ప్రతి వాహనం ముందు వైపు అద్దంపై అభ్యర్థులు అతికించాల్సి ఉంటుంది అని పేర్కొన్నారు.




చిలిపిచేడ్ మండల బిజెపి అధ్యక్షుడు అజ్జమరి నాగేష్ ఆధ్వర్యంలో నేడు శనివారం స్థానిక సర్పంచ్ ఎలక్షన్ సందర్భంగా సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా బిజెపి కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, మండల్ ప్రధాన కార్యదర్శి కోర్పుల్ సత్యనారాయణ, మండల్ మాజీ బిజీ వైఎం అధ్యక్షులు సత్యం వివిధ గ్రామాల బూతు అధ్యక్షులు పాల్గొన్నారు. **చిలిపిచేడ్ నవంబర్ 30 (సిరి న్యూస్) :**

# వెల్దుర్తి నుండి మెదక్ వెళ్లే ప్రధాన రోడ్డు బాగుచేయాలి



- లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తాం
- వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించిన గ్రామస్తులు

**వెల్దుర్తి నవంబర్ 30, (సిరి న్యూస్) :** ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా నాలుగు దశాబ్దాలుగా మారని మెదక్ రోడ్డు స్థితి..వెల్దుర్తి మండల కేంద్రం నుండి మెదక్ జిల్లా కేంద్రం వరకు ఉన్న రోడ్డును బాగు చేయకుంటే ఎన్నికలను బహిష్కరిస్తామని మండలంలోని ముఖ్యమైన నాలుగు గ్రామాల ప్రజలు రామయపల్లి, బండపోసంపల్లి, ఎదుల్లపల్లి,శెట్టిపల్లి కలాన్, ప్రజలందరూ ముక్కుమ్మడిగా ఆదివారం ప్రధాన రహదారి మీద ధర్నా చేయడం జరిగింది.. ఇటు మండల కేంద్రానికి అటు జిల్లా కేంద్రానికి సమీపాన ఉన్న ఈ గ్రామాల ప్రజలము ఈ రోడ్డు వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాము అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందు అధికారులకు, పాలకులకు, ప్రభుత్వలకు,ఎన్నో వినతి పత్రాలు ఎన్ని పాదయాత్రలు చేసినా కనీస స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. రోడ్డు అంతా పూర్తిగా ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రమాదకరంగా మారి ఈ రోడ్డు గుండా ప్రయాణించిన నలుగురు వ్యక్తులు మరణించిన దాఖలాలు ఉన్నాయి.. ఈ నాలుగు గ్రామాలకు పెళ్లి కోసమని ఆడపిల్లలను ఇవ్వడానికి కూడా సంకోచిస్తున్నారు. ఈ రోడ్డు దుస్థితి కారణంగా అటు స్కూల్ బస్సులు వెళ్లడం కూడా ఇబ్బందిగా మారి సరైన టైంలో వెల్దుర్తి మండల కేంద్రానికి వచ్చే స్కూల్ పిల్లలు అటు మెదక్ జిల్లా కేంద్రానికి వెళ్లే కాలేజీ పిల్లలు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పూర్తిగా గుంతలమైంగా మారి బస్సులు కూడా రావడం లేదు.. అటు ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు వెంటనే స్పందించి ఈ రహదారి గురించి హామీ ఇస్తే నే ఎన్నికలకు వెళ్తాము అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# మానపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్

- జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి



**వెల్దుర్తి నవంబర్ 30, (సిరి న్యూస్) :** ఆదివారం మానేపల్లీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి ఎన్నిక లో బాగంగా జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పొతిరెడ్డి, వివిధ కుల సంఘు ల పెద్దలతో చర్చించి అందరి అభిప్రాయాల మేరకు అందుల పల్లి శ్రీనివాస్, ముదిరాజ్ ని మానేపల్లి సర్పంచి అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది .కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థులుగా ఉంటామన్న ప్యాట స్వామి.గొల్ల కొండలు.గొల్ల లక్ష్మన్.శ్రీనివాస్. నలుగురు పోటీ కి సిద్ధమైనప్పటికి ముగ్గురిని కూడా ఒప్పించి విజయమే ద్యేయంగా పనిచేయాలని వార్డు సభ్యులకు కార్యకర్తలకు దిష నిర్దేశం చేసి అందర్నీ సమన్వయపరిచిన జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి. కార్యకర్తలు కష్టపడి అత్యధిక మెజారిటీతో అభ్యర్థిని గెలిపించాలని అయన కోరారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

- కండువా కప్పిన ఆవుల రాజి రెడ్డి

**చిలిపిచేడ్ నవంబర్ 30 (సిరి న్యూస్):** నర్సాపూర్ పార్టీ కార్యాలయంలో నేడు కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు చోటు చేసుకున్నాయి. చిలిపిచేడ్ మండలం సిల్లంపల్లి గ్రామం నుండి యేల్లయ్య గారి రాజేందర్ రెడ్డి, నారన్న గారి నవీన్ రెడ్డి, కుంట సంగారెడ్డి, కట్ట మీది రాజిరెడ్డి, మాసన్న గారి రాజేందర్ రెడ్డి, ప్రవీణ్, రాజు, తదితరులు టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా బిజెపి నుండి యేల్లయ్య గారి దుశాంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అలాగే కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు దొడ్ల విశ్వపతి సంగమేశ్వర్ నాయకత్వంలో మొత్తం 30 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వెల్దుర్తి మండలం హస్తాల్ పూర్ గ్రామానికి చెందిన 50 మంది కార్యకర్తలు గణేష్ అనిల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ చేరికల



ఆధ్వర్యంలో నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజ రెడ్డి గారు ప్రజల సమస్యల పరిష్కారమే మా ధ్యేయం అని అభివృద్ధి మరియు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీనే వేదిక అని పేర్కొన్నారు.

# మాచవరం సర్పంచ్ అభ్యర్థిగా శ్రీనివాస్ చౌదరి





**మెదక్ ప్రతినిధి:నవంబర్30( సిరి న్యూస్) :** మెదక్ మండలం మాచవరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాజీ వార్డు సభ్యులు,కోటపాటి శ్రీనివాస్ చౌదరి ఆదివారం మెదక్ ఎంపిడీఓ కార్యాలయంలో తమ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు తనను భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో తన సతీమణి సంధ్యారాణి గెలిచి గ్రామ అభివృద్ధి కి కృషి చేసినట్లు తెలిపారు. గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ గ్రామ పంచాయితీ గా తీర్చిదిద్దటమే తమ కర్తవ్యమన్నారు. యువనేత,మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావ్ ల సహకారంతో నియోజకవర్గం లో పల్లెలు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయన్నారు.అయన వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ చౌదరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ కాంగ్రెస్ సీనియర్ నేతలు మ్యాకల రవి, రామకృష్ణ



# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**తూప్రాన్ నవంబర్ 30 సిరి న్యూస్) :**తూప్రాన్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆదివారం రోజు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలి గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండో విడత నామినేషన్ ప్రక్రియను ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ఆర్ఓ కేంద్రాల్లో అభ్యర్థుల కోసం కల్పించిన సహాయ కేంద్రం వసతులు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు ప్రలోభాలకు లొంగకుండా ఓట్లు వినియోగించుకోవాలని చెప్పారు అదేవిధంగా అభ్యర్థుల పోటీ లేకుండా ఏకగ్రీవ ఎన్నికల కోసం పోటీలో ఉన్న అభ్యర్థులను భయపెట్టిన విరమించే బలవంతపు చర్యలు





చేసినట్లు అయితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు పోలింగ్ కోసం 14 మంది సర్పచ్ స్థానాలకు నామినేషన్లు వేయగా 16 మంది వార్డు సభ్యులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు నాగులపల్లి నుండి మొదటి నామినేషన్ వేసిన అక్కంగారి శ్రీలత శ్రీనివాస రెడ్డి ఉమ్మడి పార్టీల సహకారంతో బరిలో దిగుతున్నామని గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ఉండి మమ్మల్ని గెలిపించాలని శ్రీలత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జెయింట్ కలెక్టర్ నాగేష్ ఆర్ డి ఒ జయచంద్ర రెడ్డి డి ఎస్ పి నరేందర్ గౌడ్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఎంపీడీవో శాలిక తూప్రాన్ ఎస్ఐ శివానందం తదితర అధికారులు పాల్గొన్నారు..

# బీఆర్ఎస్‌కి బిగ్ షాక్

- కాంగ్రెస్ పార్టీలోకి భారీగా



**కొల్చారం నవంబర్ 30 (సిరి న్యూస్) :** కుల్చారం మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ శివప్ప గారి మాధవి శ్రీశైలం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయిల్ రాములు ఆధ్వర్యంలో ఆవుల రాజు రెడ్డి మరియు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ మన్నే శ్రీనివాస్ గార్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు వార్డ్ మెంబర్ దొడ్లే విశ్వపతి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దొడ్లి అనుమప్ప పత్తి గారి ఆంజనేయులు పతిగారి సంగమేశ్వర్ పతిగారి శేఖర్ ఆయిలి అశోక్ ఆయిలి సురేష్ బంధంల నవాదులు ఆయిలి శివ గుడ్డోల్ల రాజు చిన్న లచ్చి గారి అశోక్ మంగలి లక్ష్మయ్య మంగలి కృష్ణ తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివప్ప గారి మాధవి శ్రీశైలం ఉప సర్పంచ్ బంధంల సత్తెమ్మ ఆంజయ గ్రామ శాఖ అధ్యక్షులు ఆయిలి రాములు మాజీ మెంబర్లు ఆయిలి కవిత యాదగిరి మంగలి రేణుక యాదగిరి కొల్చారం మండల్ NSUI అధ్యక్షులు ఆయిలి నవీన్. మరియు శివప్ప గారి రాజశేఖర్ శివప్ప గారి సంగమేశ్వర్ శివప్ప గారి సంపత్ శివప్ప గారి వీరప్ప శివప్ప గారి రుద్రప్ప బంధంల పెద్ద మల్లయ్య ముసలపురం నరసింహులు

# అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యేలు



**తూప్రాన్ నవంబర్ 30 (సిరి న్యూస్) :** తూప్రాన్ మండలం పరిధిలోని కిష్టాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి అయ్యప్ప భక్తుడు ఆదివారం రోజు అయ్యప్ప గుడిలో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు ఉదయం గణపతి హోమం సుబ్రహ్మణ్య స్వామి పూజ కార్యక్రమాలు నిర్వహించి అయ్యప్ప సన్నిధానంలో భజన కార్యక్రమాలు నిర్వహించి అయ్యప్ప పడిపూజ వెలిగించి సమయంలో స్వామి అయ్యప్ప శరణం అయ్యప్ప శరణమప్ప అయ్యప్పస్వామి అంటూ అయ్యప్ప స్వాములు చేసిన నృత్యానికి భక్తులంతా భక్తి పరవశ్యంలో స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ భక్తులంతా స్వామి సన్నిధానంలో పూజలు నిర్వహించారు అన్న వితరణ కార్యక్రమం తరువాత సామిపాద కార్యక్రమం నిర్వహించారు పూజ కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ అయ్యప్ప గుడి గురుస్వాములు శ్రీనివాస్ గౌడ్ వెంకట్ గౌడ్ వెంకట్ రెడ్డి కృష్ణారెడ్డి సంగారెడ్డి రమేష్ రెడ్డి భగవాన్ రెడ్డి మల్లారెడ్డి సత్యనారాయణ గౌడ్ రవీందర్ గౌడ్ నాగేష్ వీరేశం అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# చేగుంట సర్పంచ్ అభ్యర్థినిగా నామినేషన్ వేసిన డిష్ రమ్య, రాజు

- దప్పు చప్పులతో పట్టణ కేంద్రంలో భారీర్యాలీ





**చేగుంట, నవంబర్ 30. సిరి న్యూస్) :** మండల కేంద్రమైన చేగుంటలో టిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థినిగా డిష్ రమ్య రాజు, తమ నామినేషన్ను దాఖలు చేశారు. ఆదివారం తన నివాసం నుండి స్థానిక తాసిల్దార్ కార్యాలయం వరకు వరకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, టపాసులు పేలుస్తూ ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం ఎన్నికల అధికారులకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా రమ్య మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులతో పట్టణాన్ని ఆదర్శ పట్టణముగా , పట్టణాభివృద్ధికి విశ్వాస సేవలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు



నారాయణరెడ్డి, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, మండల సర్పంచ్ పురముల అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ , మండల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సినియర్ నాయకులు, అన్నం రవి, సంపత్, యాదగిరి, మైనార్టీ నాయకులు, అలీ, అరిఫ్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



- తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలి
- చట్టాన్ని ఉల్లంఘిస్తున్న బిస్లరి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ యూనియన్ అధ్యక్షులు అతిమేల మానిక్
- బిస్లరి కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన
- 30 రోజులకు చేరిన బిస్లరీ కార్మికుల ఆందోళన

## యూనియన్ పెట్టుకుంటే కార్మికులను తొలగిస్తారా

**పటాన్ చెరు నవంబర్ 30 (సిరి న్యూస్):** చట్టబద్ధంగా యూనియన్ పెట్టుకుంటే.. కార్మికులను తొలగిస్తారా..? యాజమాన్యం చట్టాలను గౌరవించదా..? తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలని పాశ మైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ యూనియన్ అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. ఈరోజు పాశ మైలారం పారిశ్రామిక ప్రాంతంలోని బిస్లేరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వద్ద కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.. తొలగించిన కార్మికులను తీసుకోవాలని, యాజమాన్యం మొండి వైఖరి నశించాలని కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ చట్టబద్ధంగా కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకున్నందుకు బిస్లరీ యాజమాన్యం కక్ష గట్టి కార్మికులను తొలగించిందని అన్నారు.. తొలగించిన కార్మికులను తీసుకోవాలని కార్మికులకు న్యాయం చేయాలని గత 30 రోజులుగా ఆందోళన చేస్తున్న యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. తొలగించిన కార్మికులను బేసరతుగా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. కార్మిక శాఖ డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు జోక్యం చేసుకొని కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న బిస్లరి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు బిస్లరీ యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు కోశాధికారి నవీన్, జాయింట్ సెక్రెటరీ అజయ్, సిఐటియు నాయకులు వెంకటేష్, చంద్రయ్య, శ్రీనివాస్, యాదగిరి, బిస్లరి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని కాలనీలకు మంచినీరు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






**పటాన్ చెరు నవంబర్ 30, (సిరి న్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని కాలనీల కు మంచి నీటి సరఫరా కోసం పథకాలు సిద్ధం చేస్తున్నట్లు ఎం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధి లోని కృషి డిఫెన్స్ కాలనీ ఉన్న అపార్ట్మెంట్ వాసులకు మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అమరేందర్, రాములు, అరుణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఏర్పాటుతో కార్యకర్తలలో నిరుత్సాహం

- ఆశించిన కార్యకర్తలకు ఆశాభంగం
- పోటీ చేద్దాం అనుకున్న వారికి నిరాశే
- తమ స్థాయి వార్డు మెంబర్ వరకే కానీ కౌన్సిలర్ కు పోటీ చేయలేం

**సిరి న్యూస్ గుమ్మడిదల) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటన ఎప్పుడు విడుదల చేస్తుందోనని ఎదురు చూసే గ్రామాలలో కార్యకర్తలు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల నామినేషన్లను చూసి నిరుత్సాహానికి గురవుతున్నారు. గుమ్మడిదల మండలం పారిశ్రామిక వాడ ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ఎన్నికల సందడి ఆశించిన స్థాయిలో కనిపించడం లేదు, గుమ్మడిదల మండలం అనగానే ఎన్నికలు సమీపిస్తున్నాయంటే చాలు అన్ని పార్టీల నాయకులు ఎప్పుడు జరుగుతాయని ఎదురు చూసేవారు కానీ మండలంలో ఉన్న 13 గ్రామపంచాయతీలకు గాను ఐదు గ్రామపంచాయతీలు గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంగా మారింది. ఈ ఐదు గ్రామపంచాయతీలు పూర్తిగా పారిశ్రామిక వాడ ప్రాంతమే ఈ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో ఈ గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికలు లేకపోవడంతో ఎన్నికల కోలాహలం కనిపించకుండా పోయింది. ప్రస్తుతం 8 గ్రామపంచాయతీలలో రెండు గ్రామపంచాయతీలకు అడపాదడప పరిశ్రమలు ఉన్నప్పటికీ మిగతా ఆరు గ్రామపంచాయతీలకు ఆశించిన స్థాయిలో ఆదాయము ఏమీ లేదని చెప్పవచ్చు.

**ఆశించిన కార్యకర్తలకు ఆశాభంగం**

గత ఐదు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ ఎలక్షన్లో ముగింపు తర్వాత ఓడిపోయిన అభ్యర్థులు కానీ ప్రజాసేవతో పాటు ప్రజలలో దూసుకుపోతూ వచ్చే ఎన్నికలలో పోటీ చేద్దామని అనుకున్న నాయకులకు మునిసిపల్ ఏర్పాటుతో ఆశించిన వారికి ఆశాభంగం కలిగింది. ప్రస్తుతం గుమ్మడిదల మున్సిపాలిటీ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో ప్రతి అభ్యర్థి వార్డు మెంబర్ తో పాటు సర్పంచ్ ఎన్నికలకు పోటీ చేయాలని ఎన్నో రకాలుగా ప్రయత్నాలు చేసుకున్నారు ఒక్కసారిగా మున్సిపల్ ఏర్పాటు కావడంతో వారి ఆశలలో నిరాశ మిగిలిపోయింది. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయాలంటే డబ్బుతో కూడుకుంది. కాబట్టి ప్రతి కార్యకర్త వార్డు సభ్యునిగా పోటీ చేయాలనుకున్న వారికి మాత్రం నీరాశే మిగిలిపోయింది. ప్రస్తుతం 8 గ్రామాలలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ పర్వాన్ని చూస్తూ కొందరు బాధపడుతున్నారు. అదే మున్సిపల్ కాకపోతే తాము కూడా వార్డు మెంబర్ తో పాటు సర్పంచ్ పదవికి నామినేషన్లు దాఖలు చేసేవారిని అలాంటి అవకాశాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఎదురయిందని వారికి వారే మదన పడుతున్నారు

## కల్హేర్ ఎంఈఓగా బి. సురేష్

**కల్హేర్, నవంబర్ 30, (సిరి న్యూస్):** కల్హేర్ మండల విద్యాధికారి గా బొర్ర సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు విద్యా శాఖ ఆర్ జె డీ ఈ విజయ లక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన జీ శ్రీనివాసులు పదవి విరమణ చేయడంతో మసాని పల్లి హై స్కూల్ లో పీ జీ ఎచ్ ఎం గా పని చేస్తున్న బి సురేష్ కు పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ ఎం ఈ ఓ గా నియమించారు. సోమవారం నాడు ఆయన తన పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు.



## అల్మాయిపేట బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా రవిశంకర్ నామినేషన్ దాఖలు





**అందోల్ నవంబర్ 30 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో భాగంగా ఆదివారం నుంచి రెండో విడత ప్రక్రియ ప్రారంభం అయింది. ముందుగానే క్లస్టర్ వారిగా నోటిఫికేషన్ విడుదల చేసిన ఓటర్ జాబితా. అనంతరం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ మొదలైంది. ఈ ప్రక్రియ మూడు రోజులపాటు కొనసాగునుంది. ఆందోల్ మండలం కు సంబంధించి అల్మాయిపేట గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రవిశంకర్ నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు స్థానాలకు సంబంధించి వార్డ్ బరి లో నిలిచే అభ్యర్థులు సైతం వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ పత్రాలు సమర్పించిన వారితో పాటు పలువురు నాయకులు రాజన్న యువసేన , మరియు గ్రామస్తులు ఉన్నారు.



అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధి గ్రీన్ మెడోస్ కాలనీలో రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగ నిర్వహించారు. ఈ పూజకు స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, స్వామి శరణు ఘోషతో ప్రాంగణమంతా మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి నిండైన దీవెనలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకొన్నారు.



# పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి



- పఠాన్ చెరువు బిఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి

**గుమ్మడిదల, నవంబర్ 30( సిరి న్యూస్):** బి ఆర్ ఎస్ లో యువత చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పఠాన్ చెరువు టిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి అన్నారు. ఆదివారం గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో ఎం ఎన్ ఆర్ యువసేన సభ్యులు తలారి దయానంద్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంబాపూర్ గ్రామం నుంచి యువత భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందనీయం అన్నారు. గ్రామాభివృద్ధి, యువత సాధికారత కోసం పార్టీ కట్టుబడి పనిచేస్తుందని, బిఆర్ఎస్ సిద్ధాంతాలు ప్రజలలో విశ్వాసాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. యువత చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లోకి పోయి ఎన్నికలలో తమ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల అందరి విజయానికి కృషి చేయాలని కోరారు. మండలంలో పార్టీ అభ్యర్థులందరూ విజయం సాధించి విజయ డంకా మోగించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు చాకలి ప్రకాష్, మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్, ఆకుల సత్యనారాయణ శ్రీకాంత్ గౌడ్, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్, రామకృష్ణ, నిఖిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటిరోజు సర్పంచ్ స్థానాలకు 16 నామినేషన్లు

- నామినేషన్ల ప్రక్రియ పరిశీలించిన ఆర్డీఓ



**ఝరాసంగం నవంబర్ 30 సిరి న్యూస్:** రెండవ విడుత జరుగనున్న పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా అధికారులు నామినేషన్ల ప్రక్రియ సాఫీగా జరగడానికి 7 క్లస్టర్లు గా విభజించి క్లస్టర్ వారీగా నామినేషన్లు స్వీకరించారు. మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 16 నామినేషన్లు రాగా వార్డు మెంబర్ స్థానాలకు 10 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీఓ మంజుల తెలిపారు. ఇదిలా ఉండగా అభ్యర్థుల నామినేషన్ ల ప్రక్రియ ఎలా కొనసాగుతుందనే విషయాన్ని జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా ఝరాసంగం మండల కేంద్రంలోని రైతువేదిక, కప్పాడ్ రైతువేదికలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ తిరుమలరావు, డిప్యూటి తహసీల్దార్ కరుణాకర్ రావు ఉన్నారు.




# పటాన్ చెరులో ముగిసిన రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలు



- విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జీఆర్
- రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్ చెరు

**పటాన్ చెరు, నవంబర్ 30, (సిరి న్యూస్):** పటాన్ చెరు పట్టణ పరిధి లోని మైత్రి మైదానం వేదిక గా గత మూడు రోజులుగా జరుగుతున్న 44 వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా అండర్ 14 బాలుర బాలికల ఖో ఖో క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ముగింపు వేడుకలకు సైతం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చి దిద్దుతున్నామని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్ చెరు నిలవ బోతోందని తెలిపారు. అనంతరం అండర్ 14 బాలుర విభాగంలో ఆదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో, రంగారెడ్డి జిల్లా జట్టు రెండవ స్థానంలో, హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచాయి అండర్ 14 బాలికల విభాగంలో ఆదిలాబాద్ ప్రథమ స్థానంలో, మహబూబ్ నగర్ రెండవ స్థానంలో, నల్లగొండ మూడవ స్థానంలో, నిలిచాయి. క్రీడాకారుల కోసం ఎమ్మెల్యే జివిఎంఆర్ సొంత నిధులతో ఉచిత వసతి, భోజనం, బహుమతులు అందజేశారు.




# ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**గుమ్మడిదల, నవంబర్ 30 (సిరి న్యూస్) :** ఆలయాల అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి నూతన ఆలయ నిర్మాణంలో భాగంగా ప్రాకార నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హానర్ ల్యాబ్ సంస్థ సౌజన్యంతో ఒక కోటి 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో దేవాలయం ప్రాకార పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి పవిత్రమైన ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా సమిష్టి కృషితో ఆలయాన్ని ముందుకు తీసుకుపోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ, దేవాలయ



కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, సుక్కయ్య, పోచుగారి రవీందర్ రెడ్డి, ఆకుల ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, తులసీదాస్, వెంకటరామిరెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సప్పటి భాస్కర్, బక్క సత్యనారాయణ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ రాష్ట్ర 4వ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్




**అమీన్ పూర్, నవంబర్ 30 (సిరి న్యూస్) :** అమీన్ పూర్ మునిసిపల్ పరిధి లోని బాలాజీ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ నాలుగవ చాంపియన్షిప్ కార్యక్రమానికి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, వివిధ జిల్లాల నుండి భారీ ఎత్తున విచ్చేసిన అథ్లెటిక్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారు ప్రదర్శించే క్రీడ ప్రతిబ విన్యాసాలను తిలకించారు.. ఈసందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ పవర్ లిఫ్టింగ్ వంటి క్రీడలు యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ఈ పోటీల ద్వారా రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు ఎదగడానికి యువతకు గొప్ప వేదిక సిద్ధమవుతుందని తెలిపారు. క్రీడలకు ప్రభుత్వం అందించే సహాయం, సౌకర్యాల కోసం తాము పూర్తిస్థాయి కృషి చేస్తామని, ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించేందుకు అవసరమైన మద్దతును ప్రభుత్వం నుండి తీసుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ ఛాంపియన్ షిప్లో పవర్ లిఫ్టింగ్ క్రీడ ఇండియా అధ్యక్షుడు రంజిత్ సింగ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు రేఖ, వర ప్రసాద్, మరియు అనేక మంది పవర్లిఫ్టింగ్ అసోసియేషన్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## తిరిగి సొంత గూటికి

# మాజీ సర్పంచ్

**జహీరాబాద్ నవంబర్ 30 (సిరి న్యూస్) :** జహీరాబాద్ న్యాల్కల్ మండలం మెటల్ కుంట గ్రామంలో కొనింటి మాణిక్ రావు సమక్షంలో బి ఆర్ స్ పార్టీలో చేరిన న్యాల్కల్ మండలం మెటల్ కుంట గ్రామ మాజీ సర్పంచ్ పీటర్, 60 మంది అనుచరులు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి అనేక అబద్ధపు హామీలతో ప్రజలను నమ్మించి గద్దెనెక్కాడు.ఇచ్చిన ఏ ఒక్క హామీ సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది,అందుకే ప్రజలు, నాయకులు ,కార్యకర్తలు మళ్ళీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు, పార్టీలో చేరుతున్నారు.మళ్ళీ కేసీఆర్ గారే సి.ఎం కావాలని అని అంటున్నారు. గ్రామంలో ఒకరికొకరు సమన్వయం చేసుకొని పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలి అని,అందరం కలిసికట్టుగా పనిచేసి మోసపూరిత కాంగ్రెస్ ను గద్దె దించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తిరిగి మళ్ళీ మనం అందరం భాగస్వామ్యం కావాలి అని అన్నారు. మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మండల అధ్యక్షులు రవీందర్ ,మండల సీనియర్ నాయకులు పాండురంగా రెడ్డి ,రాజేందర్ రెడ్డి, మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు





**గుమ్మడిదల, నవంబర్ 30 (సిరి న్యూస్) :** భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో భక్తులు భారీ సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. ఆదివారం కావడంతో ఆలయానికి భక్తులు తాకిడి పెరిగింది. ఉదయం నుండి భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నాను క్యూలైన్ లన్నీ పూర్తిగా నిండిపోయాయి ఆలయ అధికారులు తగు చర్యలు తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దర్శనం కల్పించారు వీరభద్ర స్వామి గర్భగుడిలో అభిషేకాలతో పాటు అమ్మవారి వద్ద కుంకుమార్చన కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు.

## స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్

# దాఖలు చేసిన సింగూర్ మల్లేశ్వరి



**అందోల్ నవంబర్ 30 (సిరిన్యూస్) :**అందోల్ మండల్ అన్న సాగర్ గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా సింగూరి మల్లేశ్వరి నామినేషన్ దాఖలు చేసినారు. జోగిపేటలో ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అమ్మ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జోగిపేటలో ఉచిత వైద్య శిబిరం

- డాక్టర్ ఎండీ. జాన్ బాషా ఎమ్మెస్ ఆర్తో సీనియర్ సర్జన్



**అందోల్ నవంబర్ 30 (సిరిన్యూస్) :** ఆదివారం జోగిపేట పట్టణంలోని పాత బిజెపి ఆఫీస్ పక్కనగల సానియా డయాగ్నస్టిక్ సెంటర్ ఎస్బిఐ ఎటిఎం పక్కన ఉచిత ఎముకల వైద్య నిపుణులు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారుఅలాగే చిన్న సమస్యలతో వచ్చిన రోగులు ఈ మెగా శిబిరానికి హాజరైె వైద్యులు జాన్ బాషా కి వారి సమస్యను చెప్పడంతో వైద్య బృందం మంచి బిపి చెకప్ తో పాటు ట్రీట్మెంట్ చేశారు. అనంతరం పేషెంట్లకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పేషెంట్ ప్రతి ఆరు నెలలకు ఒకసారి అన్ని రక్త పరీక్షలు బీపీ షుగర్ లాంటి పరీక్షలు కూడా చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా ఏదైనా సమస్య ఉన్న డాక్టర్లను సంప్రదించి సమస్య నుండి బయటపడచ్చని ఆయన అన్నారు.




## గ్రామపోరు
# కసరత్తు జోరు!

▪ ప్రధాన పార్టీలకు తలనొప్పిగ పోటీ అభ్యర్థులు

**గజ్వేల్ నవంబర్ 30 (సిరి న్యూస్) :** పంచాయతీ పోరును ప్రతిష్టాత్మకంగా తీసుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ముఖ్యనేతలు వ్యూహాలకు పదునుబెట్టారు. తాము బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా రూపొందించుకున్న ప్రణాళికలు పక్కాగా అమలయ్యేలా తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**మండలంలో కాంగ్రెస్, బి అర్ ఎస్,బీజేపీ ముఖ్య నేతల ధీమా...!**
కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమకు కలిసి వస్తాయని కాంగ్రెస్ నేతలు ధీమాగా ఉన్నారు. ఈమేరకు రూ.2 లక్షల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు, గృహజ్యోతి, పేదలకు సన్న బియ్యం,ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలు, సన్న రకాల ధాన్యానికి బోనస్ వంటి వివిధ పథకాలను ప్రచారాస్త్రాలుగా మార్చుకోనున్నట్లు తెలుస్తోంది.

**బిఆర్ ఎస్ నాయకుల వ్యూహాలు ..!**
2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే ప్రచారం మొదలుపెట్టారు. యూరియా కొరతతోపాటు అరకొర రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలను ఉదహరిస్తూ నేతలు విమర్శలు ఎక్కుపెట్టారు. దీన్నిబట్టి ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు, అభివృద్ధి పనుల్లో జాప్యం వంటి తదితర అంశాలతో పాటు తమ హయాంలో చేసిన పనులను ప్రజలకు వివరించేలా వ్యూహాలను అమలు చేయనున్నట్లు స్పష్టమవుతోంది.

**బీజేపీ పార్టీ నేతల ధీమా..!**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు..గ్రామాలకు అందుతున్న నిధుల వివరాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహంతో బీజేపీ ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అరాచకాలు తమకు కలిసి వస్తుందని.. ఈసారి సత్తా చాటుతామని 'కమలం' నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**విజయమే లక్ష్యంగా ప్రధాన వ్యూహాలు..!**
పలు గ్రామాల్లో సర్పంచ్, వార్డు స్థానాల్లో ఆశావహులు ఎక్కువ సంఖ్యలో పదవి కోసం పోటీ పడుతుండడం బి అర్ ఎస్ పార్టీకి తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ పార్టీకి చెందిన ముఖ్యనేతలు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. మరోవైపు గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుండి పలు ప్రాంతాల్లో సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఇంటింటి ప్రచారం మొదలుపెట్టారు.కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్, బీజేపీ నేతలు గ్రామాల్లో విస్తృత పర్యటనలకు రంగం సిద్ధం చేసుకుంటుండడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది..

## అభివృద్ధి బాధ్యత నాది.. ఆశీర్వదించండి..!

▪ వట్టిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చింతల విద్యాదర్



**గజ్వేల్, నవంబర్ 30 (సిరి న్యూస్) :** ఆదివారం వట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యాధర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలే నాకు శ్రీరామ రక్ష అని చెప్పారు.నా గ్రామ ప్రజల కోసం నిరంతరం కష్టపడుతూ ప్రజల కష్టాలను తీరుస్తానని ఆపదలో కూడా అండగా ఉంటానని పేర్కొన్నారు.గ్రామ ప్రజల్లో నేను మీలో ఒక్కడిగా ఉండి బాధ్యతగా పనిచేసి పెడతానని ప్రజలకు సూచించారు. గ్రామ ప్రజలు యువకులు ఆలోచన చేయాలి పోరాడే చేతికి కత్తి ఇవ్వాలి మాట్లాడే చేతికి మైక్ ఇవ్వాలి. అలాగే ఊరిని ఉద్ధరించే వాడికే ఓటు వేయాలి అంతే గాని ఖద్దరు బట్టలు వేసి ఉద్దేర మాటలు చెప్పేటొన్నీ కాదు కాలిన కడుపుతో పోటీచేసే టోనీ ఎన్నుకుంటేనే మన ఊరు మన వట్టిపల్లి అభివృద్ధి అవుతుందనీ యువకులకు,ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న నాని అన్నారు, గ్రామ ప్రజలు అందరూ ఒకసారి ఆలోచించండి. మీరందరూ ఉన్నారనే ధైర్యంతోనే మీ ముందుకు వస్తున్న మీ దీవెనలు మీ ఆశీస్సులు నా పై ఉండాలని మీ బిడ్డగా కోరుకుంటున్నాను

## గ్రామస్తులకు సేవకుడిగా పనిచేస్తా

▪ మునిగడప సర్పంచ్ అభ్యర్థి పబ్బ శ్రీహరి గౌడ్



**గజ్వేల్, నవంబర్ 30 (సిరి న్యూస్) :** గ్రామ అభివృద్ధి బాధ్యత నాది నన్ను ఆశీర్వదించండి అని బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పబ్బ శ్రీహరి గౌడ్ పేర్కొన్నారు.ఆదివారం జగదేవ్పూర్ మండలం మునిగడప గ్రామం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మునిగడప గ్రామ అభివృద్ధి నా కళ నా ఆశయం నా జీవిత లక్ష్యం అని గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్తానని పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకు వెళ్తానని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుత నాని పేదల కష్టాలు తీరుస్తానని నిజాయితీగా నేను మీలో ఒకరిగా ఉండి బాధ్యతగా మీకు పనిచేసే పెడతానని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు..

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్

▪ భారతి లక్పతి నాయక్





**మనోహరాబాద్, నవంబర్ 30. సిరి న్యూస్) :** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ ఎన్నికల అధికారులకు సూచించారు. ఆదివారం మనోహరాబాద్ రైతు వేదికలో ఏర్పాటుచేసిన గ్రామ పంచాయితీ , వార్డ్ మెంబర్ల రెండో విడత నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలను, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు.. ఆర్.ఓ., ఏఆర్.ఓ.లతో మాట్లాడి నామినేషన్ పత్రాల పరిశీలన, రికార్డుల నిర్వహణ, అభ్యర్థులకు అందించే మార్గదర్శకాలపై సూచనలు ఇచ్చారు.తదుపరి పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా. ఎన్నికల నియమావళి అమలులో పటిష్ట పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## దొంగతనం కేసును
# ఛేదించిన పోలీసులు

▪ నిందితుడి అరెస్ట్ సొత్తు స్వాధీనం




**గజ్వేల్, నవంబర్ 30 (సిరి న్యూస్) :** పట్టణంలో బుధవారం చోటుచేసుకున్న దొంగతనం కేసును పిర్యాదుదారుడు నరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ను పకడ్బందీగా నిర్వహించి కేసును ఛేదించి నిందితుడు పొత్తుల నాగరాజు ను అరెస్ట్ చేసి అతని దగ్గర నుండి దొంగిలించబడిన రెండు వెండి కడియాలు, రెండు వెండి ఉంగరాలు,ఒక్క బంగారు బాలి పోగు మరియు ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు కేసు ఛేదింపులో ప్రతిభ కనబరిచిన గజ్వేల్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ చెట్టుక్రింద ముత్యం రాజు, ఎస్.ఐ. ఎ. మల్లారెడ్డి లను, అలాగే పోలీస్ కానిస్టేబుళ్లు రవి, సురేందర్, దివ్య, వెంకటేష్, నాగేష్‌లను గజ్వేల్ ఏ.సి.పి. నరసింహులు ప్రత్యేకంగా అభినందించారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.